
శీర్షిక: తొలకరి

# నా బిడ్డకు తల్లి కావాలి!

—చంద్రమౌళి



## JNTU
## అనంతపూర్

రమణారెడ్డి పి.వి.,
రెడ్డిశంకర్

– ఈ రెండు పేర్లూ అనంతపూర్ 'JNTU'లో మాత్రమే కాదు, అనంతపూర్‌లోని బస్‌స్టాపు దగ్గర్లోని బడ్డీషాపుల్లోను, కాఫీ హోటళ్ళలోను, సినిమా హాల్స్ దగ్గర ఎవర్నడిగినా చెబుతారు.

రమణారెడ్డిది విచిత్రమైన మనస్తత్వం. రెడ్డిశంకర్ అవునంటే రమణారెడ్డి కాదంటాడు. ఇద్దరికీ మధ్య నేను. అటువంటి రమణారెడ్డి, రెడ్డిశంకర్ ఒక విషయంలో ఏకీభవించారు. అదే 'స్పెర్మ్ బ్యాంక్'. సాధారణంగా 'బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్' బోర్డులనే మనం చూస్తాం. రక్తదానం, నేత్రదానంతోపాటు కిడ్నీలను దానం చేసే దాతల్ని కూడా చూస్తున్నాం. కానీ 'స్పెర్మ్' డొనేట్ చేసే డోనార్స్‌ని మనం చూడం!

"ఆ పని మనమెందుకు చేయకూడదు..." అన్నాడు రమణారెడ్డి.

ముందుగా వాడేమంటున్నాడో అర్థంకాక చూశాను; అర్థమైన తర్వాత "నీకేమైనా మతి పోయిందా... మనం స్పెర్మ్ డొనేట్ చేయడమేమిటి? ఈ విషయం ఎవరికైనా తెలిస్తే ఏమనుకుంటారు?" అనడిగాను.

ఆ ఇద్దరిలో ముందుగా రియాక్టు అయింది రమణారెడ్డి

"ఎవరూ ఏమీ అనుకోకపోతే నీకు అభ్యంతరం లేదుగా..." అనడిగాడు వాడు.

ఆ ప్రశ్నకు నేను కొద్దిగా ఇరకాటంలో పడ్డాను.

వాడి ప్రశ్నకు సమాధానమిచ్చేలోపే శంకర్ అన్నాడు, "చూడు– మనలో హస్తప్రయోగం చేయనివాడు; నిద్రలో వీర్య స్కలనం జరగనివాడు దాదాపుగా వుండరు. వీర్యం మురుగు గుంటపాలయ్యేకంటే ఏ తల్లికో మాతృత్వాన్ని ప్రసాదిస్తుంటే ఆనందంగా వుంటుంది గదా!" అని.

"బ్లడీషిట్... ఒక పరాయి స్త్రీ బిడ్డను మనం తల్లిని చేస్తున్నాం అంటే... దాని అర్థం ఏమిటిరా?" కసురుకున్నాను.

"చంద్రా! మనం రక్తాన్నిస్తున్నాం.... మన రక్తం మరో మనిషి రక్తంతో కలిసిపోతుంది. అలాగే కిడ్నీ... లివర్.... కన్ను..... ఇదీ అంతే! సెక్స్ అంటే రెండు కండరాల రాపిడి, ఒరిపిడి అనుకునేవారికి – ఆ రాపిడి, ఒరిపిడి కూడా ఇక్కడ లేదు. భర్తవలన/అనారోగ్య కారణాల వలన తల్లి అయ్యే అవకాశం లేనివారికి మనం ఈ విధంగా సాయపడుతున్నాం. ఇందులో తప్పేమిటి? నీవు గోల్డుమెడలిస్టువి... అందగాడివి... చక్కని పర్సనాలిటీ. జెనిటిక్ థియరీ ప్రకారం మురుగు కాల్వపాలయ్యే వీర్యం ఓ మహామేధావి పుట్టుకకు కారణమయితే.... ఆలోచించరా" అంటూ నా 'ఇగో' మీద దెబ్బవేశాడు.

నాకు పెళ్ళి కాలేదు.... "పెళ్ళి కాకుండానే ఓ బిడ్డకు తండ్రిని కాబోతున్నాను" అన్న బలహీనత నన్ను జయించిందో–

"భవిష్యత్‌లో మరో గోల్డ్ మెడలిస్ట్‌కి జన్మనివ్వబోతున్నాను" అన్న ఆలోచన నన్ను ఆక్రమించిందో తెలియదు గాని వారితో నేనూ చెయ్యి కలిపాను.

రమణారెడ్డి నాయకత్వంలో ముగ్గురం మర్నాడు ఆ హాస్పిటల్‌కి వెళ్ళాం.

అక్కడ నాకొక ప్రత్యేకత కనిపించింది. రెగ్యులర్ పేషెంట్స్ వచ్చి పోయే ఎంట్రన్స్ – మేము వెళ్ళిన ఎంట్రన్స్ వేర్వేరు! మేము ఆ హాస్పిటల్‌కి వెళ్ళిరావడం ఏ ఒక్కరూ గమనించడానికి


ఆస్కారం లేదు. అలాగే ఆ హాస్పిటల్‌లోని పేషెంట్స్‌ని మేమూ చూసే అవకాశం లేదు.

ఏప్రాన్ వేసుకున్న ఆమె నన్ను చూస్తూనే నవ్వింది. ఆ నవ్వులో మిశ్చివస్‌నెస్ వుంది. ఆ హాస్పిటల్ చాలా పరిశుభ్రంగా వుంది. ముందుగా మమ్మల్ని శుభ్రంగా స్నానం చేయమన్నారు. తర్వాత ఒక పెద్ద టవల్ చుట్టుకోమన్నారు. మా చేతికి టెస్ట్‌ట్యూబ్ ఇచ్చిన ఆమె చేతికి గ్లోవ్స్ వున్నాయి. ఆ టెస్ట్‌ట్యూబ్ తిరిగి ఇచ్చేవరకు దేనినీ తాకరాదని మాకు పదేపదే చెప్పారు.

మేము లోపల ఏం చేస్తామో ఆమెకు తెలుసు – అన్న భావన రాగానే సిగ్గు ముగ్గయింది. అయినా నా పని ఆగలేదు. తప్పు చేస్తున్నానన్న భావన కూడా రాలేదు.

మేము 'స్పెర్మ్' ఇచ్చిన తొంభై రోజులకు కనిపించమన్నారు. మా స్పెర్మ్‌తోపాటు మా ఫ్యామిలీ హిస్టరీ, నా అకడెమిక్ రికార్డు కూడా నోట్ చేసుకున్నారు. కొంతమందిలో వంశపారంపర్యంగా వచ్చే జబ్బులుంటాయి. వంశవృక్షాన్ని చూస్తే వారి మేధాసంపత్తులే గాదు, అనారోగ్యం కూడా బయటపడుతుంది. స్పెర్మ్ ఇచ్చిన వ్యక్తిలో ఏవైనా జబ్బులుంటే కల్చర్ రిపోర్టులో/తొంభై రోజులలో తెలుస్తుంది. అందుకే మమ్మల్ని తొంభై రోజుల తర్వాత కనిపించమన్నది.

ఏం జరిగిందో తెలియదు గాని, రెడ్డిశంకర్ స్పెర్మ్ డొనేట్ చేయడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేయనందున నేనూ, రమణారెడ్డి మాత్రమే హాస్పిటల్‌కి వెళ్ళాం. డాక్టరు మా రిపోర్ట్స్ చూసి చాలా సంతోషించారు. స్పెర్మ్ డొనేట్ చేయడానికి ముందుకొచ్చినందుకు మమ్మల్ని అభినందించాడు. మన సొసైటీలో పేరుకుపోయిన మూఢనమ్మకాలపైన, సెంటిమెంట్స్‌పైన పెద్ద లెక్చరిచ్చాడు.



అవును నిజమే – "ఆ దంపతులలో ఒకరంటే మరొకరికి అభిమానం, ప్రేమ వున్నాయి. కాని భర్త వలన తల్లి అయ్యే అవకాశం మాత్రం లేదు. రక్తం

తక్కువయితే వేరొకరి రక్తం తీసుకోవడం లేదా? కిడ్నీ ఫెయిల్యూర్ అయితే వేరొకరి కిడ్నీ తీసుకోవడం లేదా? అలాగే స్పెర్మ్... ఇందులో తప్పేమిటి? శారీరకంగా కలవడం లేదు; ఎవరి స్పెర్మ్ ఇచ్చారో అంతకన్నా తెలియదు. దీనికి అంత రాద్ధాంతం ఏమిటి? బ్లడీ సెంటిమెంట్స్" అనుకున్నాను.

– స్పెర్మ్ ఇంప్లాంటేషను జరిగేముందు డోనార్ స్కిన్, హెయిర్, 'ఐ' బాల్స్ కలరు; డోనార్ పర్సనాలిటీ చూస్తారు. తల్లిదండ్రుల లక్షణాలకి దగ్గరగా వున్న డోనార్ 'స్పెర్మ్'ని మాత్రమే ఎన్నిక చేస్తారు.

ఒక ముఖ్య జాగ్రత్త తీసుకుంటారు – డోనార్, తల్లిదండ్రుల వివరాలు మాత్రం తెలియనివ్వరు. లేకుంటే డోనార్ భవిష్యత్‌లో ఆ తల్లిదండ్రుల్ని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం వుంది!

నా ఎడ్యుకేషన్ పూర్తవడంతో ఒక అధ్యాయం ముగిసింది; ఉద్యోగం రావడం – పెళ్ళి జరగడం వెంటవెంటనే జరిగాయి!

అది పిచ్చో, ప్రేమో, మోహమో, కామమో విశ్లేషించలేనుగాని మగవానికి అర్ధాన్ని, మానవజన్మకి పరిపూర్ణతని ఆమె సాంగత్యంలో చవి చూశాను. పెళ్ళయిన తరువాత కొడుకు తల్లికి దూరమవుతాడని ఎవరైనా అంటే గతంలో అతడ్ని హీనంగా ఊహించుకునేవాణ్ణి. కానీ ఇప్పుడు అర్థమవుతోంది అసలు కారణం. తల్లీకొడుకుల మధ్య వుండే లక్ష్మణరేఖ భార్యాభర్తలమధ్య వుండదు. తల్లీ కొడుకులు కొన్ని విషయాలు మాట్లాడుకోలేరు. కానీ భార్యాభర్తలకు ఆ సరిహద్దు రేఖలు లేవు – అన్ని విషయాలూ మాట్లాడుకుంటారు. అన్నిటినీ మించి కన్నతల్లి బిడ్డ కడుపు చూస్తుంది. ఆకలేస్తోందేమోనని! కానీ వయసొచ్చిన మగాడికి అసలు ఆకలి వేరు. ఆ ఆకలి తీర్చగలిగేది 'ఆలి' మాత్రమే... నా భార్య నాకు మంచి స్నేహితురాలు; గురువు; డాక్టరు; గైడ్ కూడా! తాము ఓడి గెలవడం – తన హాబీ! ఆడదాని సాన్నిహిత్యంలో ఇంత ఆనందముందని నాకు తెలియదు. 'సెక్స్ అంటే రెండు కండరాల రాపిడి – ఒరిపిడి' అని ఏ పెద్దమనిషి అన్నాడో నాకు తెలియదుగాని, స్త్రీ సుఖాన్ని – సాంగత్యాన్ని పరిపూర్ణంగా అనుభవించినవాడెవడూ ఈ స్టేట్‌మెంట్‌తో ఏకీభవించడు; అలసట తీరిన శరీరానికి హాయినిచ్చేది ఆమె మాత్రమే! జీవితంలో మన జయాపజయాలను షేర్ చేసుకునేదీ ఆమే! 'నా' అనుకున్న నా డిగ్రీ సర్టిఫికెట్‌పై నాకెంత అధికారం వుందో – ఆ డిగ్రీ సర్టిఫికెట్‌ని అతి జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఎంత వుందో – నా జీవితానికి ఆ డిగ్రీ సర్టిఫికెట్ ఓ గుర్తింపు, గౌరవం ఎలా తీసుకొచ్చిందో నా భార్యపట్ల నాకంత అధికారం వుంది; బాధ్యత వుంది, అన్నట్టు చెప్పడం మరిచాను – పెళ్ళయి ఏడాది గడిచిందో లేదో ఏదైనా విశేషం చెబుతావా? అనడగడం మొదలెట్టారు. 'విశేషం' అన్న పదానికి మొదట్లో నాకు అర్థం తెలియలేదు. తెలిసిన తరువాత వెంపర్లాట మొదలయింది. ఏ మాటకు ఆ మాటే చెప్పాలి 'ఇప్పుడే మనకు పిల్లలు వద్దండీ' అని నా చెవిదగ్గర గొణగడం ప్రారంభించింది నా శ్రీమతి. ఎందుకంటే ఆమె నాకు పసిపాప; కొన్ని సందర్భాలలో నేను ఆమెకు. నాకు పదేళ్ళు వచ్చే వరకు మా అమ్మే నాకు స్నానం చేయించేది. మళ్ళీ ఇన్నాళ్ళకు నాకు స్నానం చేయించే వ్యక్తి లభించింది. ఆ చిన్న గదిలో – షవర్ క్రింద ఎన్నెన్ని ముచ్చట్లో!

– పిల్లలు కలిగితే ఆ ముచ్చట్లకు ఫుల్‌స్టాప్ పడిపోతుంది.

– నా ఒళ్ళో కూర్చుని టి.వి. చూడటం ఆమెకు ఇష్టం. బాబుపుడితే ఆమె స్థానం?

– నేను ఆఫీసుకి వెళ్ళేవరకు ఆమె నన్నే అంటిపెట్టుకుని వుంటుంది. కానీ పాపాయి పుడితే అది సాధ్యమా?

కారణం ఏమయితేనేం, వెంటనే పిల్లలు కలగడం ఆమెకు ఇష్టం లేదు.

కానీ నాకు రోజురోజుకీ ఆ కోరిక బలపడుతోంది.

ఆత్మకు చావులేదంటారు వేదాంతులు.

ఒక జీవి పిల్లల్ని కనడం ద్వారా/ఫలాలను అందించడం ద్వారా/కొమ్మలు – వేళ్ళు – పూల ద్వారా తన వంశాన్ని అభివృద్ధి చేసుకుంటుందని; పేరెంట్ చైల్డ్‌గా మారుతుందని; ముసలి శరీరం అంతరించి యవ్వన దశ ఆరంభమవుతుందని – LIKE BEGETS LIKE – అని బయాలజిస్ట్స్ అంటారు!

వీటన్నిటినీ మించి 'మరో గోల్డ్‌మెడలిస్టుకి జన్మనివ్వబోతున్నాను –'అన్న మేల్ ఇగో నన్నుబిడ్డలకోసం నన్ను పలవరింపజేసింది. అంతలోనే నన్ను ఓ భయం ఆవహించింది. స్వార్థంతో కూడుకున్న ఆలోచన ఆ భయానికి పురుడు పోసింది. నేను స్పెర్మ్‌బ్యాంక్‌కి నా స్పెర్మ్ డొనేట్ చేశాను. ఆ విధంగా పుట్టిన బిడ్డలలో ఒకరిద్దరు రేపు నా భార్యవలన నాకు కలిగిన బిడ్డకు కాంపిటీటర్ అయితే?

నా బిడ్డకు కాంపిటీటర్‌ని నేను తయారు చేశాను.

ఎందుకో, స్పెర్మ్ బ్యాంకుకి స్పెర్మ్ డొనేట్ చేసినప్పుడు పిల్లలులేని దంపతులు పేరెంట్స్ అయ్యే అవకాశం కల్పించానని గర్వపడిన నేను, తొలిసారిగా గిల్టీ ఫీలయ్యాను.

రేపు 'నా బిడ్డ' ఈ విషయమై నన్ను నిలదీస్తే 'నా' సంజాయిషీ ఏమిటి?

'నా' అన్న అక్షరానికి కొత్త అర్థం స్ఫురించింది!

– ఇలా కొంతకాలం గడిచిపోయింది. ఒకరోజున ఆమె మాట విన్న నా ఆందోళనకి అవధులు లేవు.

"పిల్లలకోసం మీ వెంపర్లాట చూసిన తరువాత నా నిర్ణయం మార్చుకున్నాను. ఫ్యామిలీ ప్లానింగ్ అబ్జర్వ్ చేయడం లేదు" అన్నది.

"ఎంతకాలం నుంచి..." అనడిగాను.

చేతి వ్రేళ్ళతో లెక్కలు గట్టి "ఆరు నెలలు" అన్నది.

'ఆర్నెల్ల నుంచి కాపురం చేస్తున్నా...'

నా ఆలోచనలు అక్కడే ఆగిపోయాయి.

ఆ రోజు నుంచి నా ధ్యాన, ధ్యేయం ఒక్కటే...

అప్పటి వరకూ జీవితాన్ని అనుభవించడానికి ఆర్తితో కలిసేవాళ్ళం. ఇప్పుడు పిల్లలకోసం కలుస్తున్నాను...


పున్నమి రాత్రి
పిల్లనగ్రోవి
కొత్తసీరియల్ త్వరలో

ప్రత్యేకించి బహిష్టు అయిన 12వ రోజునుంచి 18వ రోజు వరకు... రోజులు, వారాలు, నెలలు గడుస్తున్నా నా భార్య నాకు శుభవార్త చెప్పకపోవడంతో ప్రతినెలా "ఏమైనా విశేషం వుందా?" అనడగడం ప్రారంభించాను.

అన్నట్టు చెప్పడం మరిచాను – జూనియర్ గోల్డ్ మెడలిస్ట్ కోసం – గర్భస్థ శిశువుగా వున్నప్పటి నుంచి పదేళ్ళు వచ్చేవరకు టీచ్ చేయవలసిన బుక్స్, వినిపించవలసిన క్యాసెట్స్ – స్పీచెస్; రకరకాల బొమ్మలు సేకరించి వుంచాను. మా ఇంట్లో తిరగబోయే బాబుకోసం అప్పుడే ఓ గదినిండా వాడి సామాను!

వాటిని ఎవరికీ ఇవ్వకూడదని ఆంక్ష పెట్టాను.

బాబుకన్నా ముందుగానే స్వార్థం నాలో పుట్టింది.

'నా బాబు'లోని 'నా' నన్నెంతగా ప్రభావితం చేస్తున్నాడో అర్థమయింది. అప్రయత్నంగా మా అమ్మ గుర్తొచ్చింది.

మా ప్రయత్నం సంవత్సరాలకు వ్యాపించడంతో "మాకు బిడ్డలు కలగరా?" అన్న సందేహం కలిగింది. ఈ అనుమానం క్రమక్రమంగా బలపడసాగింది.

"ఒకసారి డాక్టర్ని చూద్దామా... మనలో ఏదైనా లోపం వుందేమో" అన్నది నా భార్య.

ఇద్దరం డాక్టరు దగ్గరికి వెళ్ళవలసిన అవసరం లేదు. నా గురించి నాకు బాగా తెలుసు. నేను స్పెర్మ్ బ్యాంకుకి డోనార్ని... ఇకపోతే, నా భార్య! ఇద్దరిలో ఒకరికి లోపం లేదంటే, రెండవ వారిలో లోపం వున్నట్టేగదా! నా భార్యని డాక్టరుకి చూపించి, ఆమె లోపాన్ని ఆమెకు తెలియ జెప్పి – మానసికంగా ఆమెను వేధించడమెందుకు?

పెళ్ళికి ముందు కులం – గోత్రం – వంశం – అందచందాలు – చదువు– కట్నం వగైరా చూస్తాంగాని ఆమె బ్లడ్ గ్రూపు – ఫెర్టిలిటీ చూడం!

– ఈ నేపథ్యంలో రెడ్డిశంకర్ ఓ రోజున తన ఫ్యామిలీతో మా ఇంటికి వచ్చాడు. వాడి కొడుకు చూడముచ్చటగా వున్నాడు. సెకండ్ క్లాస్ చదువుతున్నాడట...

నా పేగులన్నీ ఒక్కసారిగా కదిలాయి.

నా బిడ్డను చూసుకోవాలన్న తపన నాలో మొదలయింది.

నేను స్పెర్మ్ బ్యాంకుకి చాలా సార్లు డొనేట్ చేశాను. ఈ భూమిపై నా బిడ్డలు చాలా మంది వుంటారు. శారీరకంగా కలవకపోయినా వారికి జన్మనిచ్చింది నేనే... నా బిడ్డను చూసుకోవాలి; నా బిడ్డను గుండెలకు హత్తుకోవాలి – అన్న దుగ్ధను చంపుకోలేక పోతున్నాను.

స్పెర్మ్ బ్యాంకుకి ఎవరు వస్తారో... వారి వేదన ఏమిటో నాకు అనుభవంలోకి వచ్చింది.

నాకు తెలుసు... ఆ బ్యాంకు ద్వారా ఎందరో బిడ్డలకు నేను తండ్రినయి వుంటానని; అవుతానని కూడా! కానీ 'నా బిడ్డ' అనేవాడు ఒకడు కావాలి. నా ఆస్తికి – నా మేధసుకి వారసుడు; నా 'మేల్ ఇగో'కి ప్రతి రూపం వాడు!

'నా' అన్న భావన ఇంత బలీయంగా వుంటుందా?

'నా' అన్న దానికోసమేనా ఈ యుద్ధాలు – నేరాలు – ఘోరాలు – త్యాగాలు?

'నా' అన్న ఫీలింగ్‌కి సరైన అర్థం చెప్పగల డిక్షనరీలు ఎక్కడ?

'సర్వసమానత్వం – సోషలిజమ్' అని సిద్ధాంతీకరించి సోషలిస్టు కంట్రీల ఆవిర్భావానికి, సిద్ధాంత ప్రచారానికి అంకితమైన మార్క్స్ – ఎంగెల్స్ ఈ 'నా' అన్న ధాతువుని అర్థం చేసుకోలేక పోయారు; దాని శక్తిని అంచనా వేయలేక పోయారు. అందువలననే సోషలిస్టు కంట్రీస్ బీటలు వారుతున్నాయి; ఆర్థిక మాంద్యంతో కొట్టు మిట్టాడుతున్నాయి.

బ్లడ్ డొనేట్ చేసినప్పుడు దాత రక్తం గ్రహీత రక్తంతో కలిసిపోతుంది;

కిడ్నీ డొనేట్ చేసినప్పుడు దాత కిడ్నీ గ్రహీత బాడీ సిస్టమ్స్‌ని పనిచేయిస్తుంది!

అలాగే లివర్ ఎట్సెట్రా, ఎట్సెట్రా...

కానీ, అక్కడ క్రియేషన్ లేదు.

స్పెర్మ్ డొనేట్ చేయడం ద్వారా ఇక్కడ క్రియేషన్ జరుగుతోంది.

ఆ అద్భుతం వెనుక మన్న క్రియేటర్ తానే!

సృష్టికి ప్రతి సృష్టి చేసింది తానే!

ఆ థ్రిల్ కోసం తపించిపోతాడు క్రియేటర్.

ఇప్పుడు ఆ క్రియేటర్‌ని నేనే!

స్పెర్మ్ బ్యాంకుకి వెళ్ళి స్పెర్మ్ డొనేట్ చేసిన నేను, 'నా' బిడ్డకోసం సరోగేట్ మదర్ లభిస్తుందా?

ఈ సమాజం అంతగా ఎదిగిందా?

ఈ విషయం తెలిస్తే నా భార్య తట్టుకోగలదా?

నా భార్యని పసిపాపలా అక్కున చేర్చుకున్న సంఘటనలు... భుజాన వేసుకుని బెడ్‌మీదకి చేర్చిన ఘట్టాలు... నా ఒళ్ళో కూర్చుని నా ఎదపై తలవాల్చి టి.వి. చూసిన రోజులు ఎన్నెన్నో!

ఆమె అలకవహిస్తే బుజ్జగించి భోజనం తినిపించిన రోజులున్నాయి. ఆమె 'నా' ప్రోపర్టీ... కానీ 'నా' బిడ్డకోసం తపించి పోతున్నాను. నా భార్యనట్లున్న 'లవ్'లో అంతర్లీనంగా 'లస్ట్' వుంది. బిడ్డ దగ్గరకు వచ్చేసరికి కల్తీలేని ప్రేమ మాత్రమే వుంది.

వైఫ్ ఈజ్ ఎ ప్రెషియస్ గిఫ్ట్ ఫర్‌మీ –

చైల్డ్ ఈజ్ మై క్రియేషన్!

నా బిడ్డకు ఓ తల్లి కావాలి?

ఇక్కడ నా ఇంట్రెస్టు 'బిడ్డ' మాత్రమే!


# రూపాకేశవర్ధిని




వినియోగదారులకు తమ విశిష్ట సేవలందించే ఏకైక వనమూలికల తలనూనె రూపా కేశవర్ధిని. బట్టతల మీద జుట్టు మొలిపించగలదని ఆయుర్వేదంలో చెప్పిన 36 అపురూప వనమూలికలతో పురాతన సాంప్రదాయ పద్ధతులతో తయారు చేయబడిన అద్భుత వనమూలికల తలనూనె

"రూపా కేశవర్ధిని"

అకాలంలో జుట్టు రాలుట, నెరియుట, చుండ్రు, పేలు, పేనుకొరుకుడు, కళ్ళ మంటలను అరికట్టి మెదడును చల్లబరిచి నల్లని బారైన జుట్టు పెంచగల శ్రేష్టమైన వనమూలికల తలనూనె

"రూపా కేశవర్ధిని"

ఉత్తమ ఫలితాల సాధన కోసం నిరంతరం శ్రమించి అధిక సంఖ్యలో వినియోగదారుల ప్రశంసలందుకొంటున్న అపురూప వనమూలికల తలనూనె రూపా కేశవర్ధిని

మార్కెటింగ్ వివరాలకు:

మెట్రో మార్కెటింగ్
యూనిటీ హౌస్, అబిడ్స్
హైదరాబాద్–1, Ph: 202764